**కథ**

# నీకోసమే

**"అమ్మా. పక్క ప్లాటులో యిల్లు కట్టబోతున్నారా?" తల్లిని అడిగాడు విష్ణు.**

**"అవునురా. నిన్న ప్లాటు క్లీన్ చేయిస్తుంటే అడిగాను. రేపు ఉదయం నాలుగు గంటలకు భూమి పూజ చేస్తారట. కొంతసేపు మన యింటి నుంచి కరెంటు తీసుకుంటామని అడిగారు. సరేనన్నాను" అంది సుజాత.**

''మంచి పని చేశావు. ప్రపంచంలో అందరికీ సహాయం చేయలేకపోయినా కనీసం మనల్ని సహాయం అడిగిన వాళ్ళకు మనకున్నంతలో సహాయం చేయడం మన ధర్మం.''

శుక్రవారం ఉదయం సుజాత కొడుకును నిద్ర లేపింది.

''విష్ణూ! కాలింగ్ బెల్ మ్రోగుతోంది. బహుశా ప్రక్క ప్లాటు వాళ్ళే అయి ఉండొచ్చు. వెళ్ళి ప్లగ్ పెట్టి వచ్చెయ్''

''అబ్బ. మంచి నిద్ర పాడుచేయకమ్మా. ఓ గంట తర్వాత చూద్దాంలే.''

''బాగుంది. నీ నిద్రకోసం వాళ్ళను ముహూర్తం పోస్ట్‌పోన్ చేసుకోమంటావా? కాస్త వెళ్ళరా. వాళ్ళు మళ్ళీ బెల్ కొట్టారంటే నాన్న నిద్ర లేస్తారు''

ఆ మాట వినగానే టక్కున లేచి కూర్చున్నాడు విష్ణు. విష్ణు తండ్రికి ఆస్మా వల్ల ఆయాసంతో దాదాపు ప్రతి రాత్రీ ఆలస్యంగా నిద్రపడుతూ ఉంటుంది. అందువల్ల తండ్రికి నిద్రాభంగం అవుతుందని తల్లి చెప్పగానే లేచి వెళ్ళి తలుపు తీసి గేటు దగ్గరి లైటు వేశాడు.

గేటు దగ్గర ఓ అందమైన అమ్మాయి నిలుచుని వుంది. ఇరవై ఏళ్ళు ఉండొచ్చు వయసు. ఎర్రచీర, అదే రంగు బ్లౌజు ధరించి తలనిండా మల్లెపూలు పెట్టుకొని ఉంది.

విష్ణు దగ్గరికి రాగానే- ''గుడ్‌మార్నింగ్ అండి. నిన్న మీ అమ్మగారిని కరెంటు కనెక్షను కొంతసేపు కావాలని అడిగాము. ఆవిడ సరేనన్నారు.'' అంది.

''అమ్మ చెప్పింది. రండి లోపలికి''.

''వద్దండీ గేటు లాక్ తీయకండి. మీరు ప్లగ్ పెట్టి స్విచ్ వేస్తే చాలు.'' అంది.

శుక్రవారం ఉదయాన్నే మహాలక్ష్మిలా యింటికి వచ్చిన ఆ అమ్మాయిని బయటి నుంచే పంపేయడం అతనికి యిష్టం లేకపోయింది.

''ఫర్వాలేదు'' లాక్ తీసి లోపలికు ఆహ్వానించాడు. ఆమె సోఫాలో కూర్చున్నాక తను వెళ్ళి ప్లగ్ పెట్టి స్విచ్ ఆన్ చేసి బయటికి వెళ్ళి చూసొచ్చి ఆమెతో- ''లైట్లు వెలుగుతున్నాయి'' అన్నాడు.

ఆమె థాంక్స్ చెప్పి వెళ్ళిపోయింది.

విష్ణుకు పడుకున్నా నిద్ర పట్టలేదు.

బయటకు వచ్చి ప్రక్క ప్లాటు వైపు చూశాడు.

ఆ అమ్మాయి తల్లిదండ్రులు కాబోలు పీటలపై కూర్చుని ఉన్నారు. ఆ అమ్మాయి పురోహితుడికి కావలసినవి అందిస్తూ, మేస్త్రీకి సూచనలు యిస్తూ, తల్లిదండ్రులతో మాట్లాడుతూ చాలా బిజీగా ఉంది. ఆ అమ్మాయి అందానికి అసలు కారణం ఆ చురుకుదనమే అనిపించింది అతనికి. వాళ్ళ మాటల వల్ల ఆమె పేరు స్నేహ అని తెలిసింది.

కొద్ది రోజులలోనే విష్ణు, స్నేహ మంచి స్నేహితులయిపోయారు. విష్ణు ఆమెకు ఎన్నో విధాలుగా సహాయం చేశాడు. ఇల్లు పూర్తయ్యేవరకూ అన్ని పనులూ స్నేహ ఒక్కతే చూసుకుంది విష్ణు సహాయంతో.

గృహప్రవేశం రోజు విష్ణు తల్లిదండ్రులకు, దంపతులకు యిచ్చే తాంబూలంలో మంచి బట్టలు పెట్టి యిచ్చింది.

''ఎందుకమ్మా యివన్నీ. పైగా మీ బంధువుల్లో పెద్ద దంపతులకు యివ్వాలి యివి. మళ్ళీ వాళ్ళు చిన్నబుచ్చుకోకూడదు కదా'' అన్నాడు విష్ణు తండ్రి రమణమూర్తి.

''మాకెంతో సహాయం చేశారు మీరూ, మీ అబ్బాయి. మీకంటే బంధువులు మాకు యింకెవరు వున్నారు? బంధుత్వాల కంటే అనుబంధాలకే ప్రాముఖ్యత యిస్తాను నేను'' అంది మెల్లగా.

ఆ రోజు సాయంత్రం సప్లయిర్స్‌కు వాపసు చేయాల్సినవన్నీ పంపించేసి మేడ దిగి వచ్చాడు విష్ణు.

స్నేహ ఒక్కతే ఇంట్లో వుంది. కుర్చీలో కూర్చుని దీర్ఘంగా ఏదో ఆలోచిస్తోంది. ముఖంలో అలసట బాగా కనిపిస్తూంది. అలసటలో ఇంకా అందంగా కనిపించింది ఆమె అతని కళ్ళకు.

''స్నేహా'' అన్నాడు ఆమెని సమీపించి.

''ఆ...'' అంటూ ఆలోచనల్నుంచి తేరుకొని ''కూర్చో విష్ణూ'' అంది.

విష్ణు కూర్చున్నాక ''మీకంతా బాగా శ్రమ యిచ్చాను విష్ణూ. నువ్వే లేకపోతే అసలు నేనీ యిల్లు కట్టడం పూర్తి చేసే దాన్నా అనిపిస్తుంది. మీరు మా ప్రక్క ప్లాటులోనే ఉండటం నిజంగా మా అదృష్టం'' అంది స్నేహ.

''భలేదానివే. నేను కాకుంటే మరొకరు సహాయం చేసేవాళ్ళు. పైగా నేనెటూ ఖాళీగానే ఉన్నాను కదా'' అన్నాడు విష్ణు.

''విష్ణూ! నువ్వేమీ అనుకోనంటే ఒక మాట'''

చెప్పమన్నట్టు చూశాడు.

''మీ అమ్మానాన్నల్తోపాటు నీకు కూడా బట్టలు పెట్టాలని అనుకున్నాను. మళ్ళీ ఎవరైనా ఏమైనా అనుకొంటారేమో అని పెట్టలేదు''

''అలాంటి ఫార్మాలిటీస్ ఏమీ పెట్టుకోకు. అసలే చాలా ఖర్చయింది మీకు''

''కానీ బట్టల బదులు నీకొక చిన్న గిఫ్ట్ కొన్నాను. నువ్వు వద్దన కూడదు'' అంది స్నేహ.

''వద్దనే అంటాను. అయినా నువ్వు నాకు గిఫ్ట్ కొనడం ఏమిటి? నేను గిఫ్ట్‌ను ఆశించి నీకు సహాయం చేయలేదు'' చెప్పాడు విష్ణు.

''ఛ..ఛ.. అలా ఎందుకు అనుకుంటావు. నిన్ను ఆప్తుడిలా భావించి నా గుర్తుగా కొన్నాను. ఇల్లు కట్టిన సంతోషంలో నీకు బహూకరించాలని అనిపించింది.''

''ఇంతకూ ఏం కొన్నావు నా కోసం'' అడిగాడు.

అల్మయిరాలో వున్న 'ఆర్గనైజర్' తీసుకొని అతనికిచ్చింది.

''ఓహ్. నేనే ఒకటి కొనాలని చాలా రోజుల్నుంచీ ప్రయత్నిస్తున్నాను. కుదరడం లేదు. మంచి గిఫ్ట్ యిచ్చావు. థాంక్యూ'' అన్నాడు విష్ణు ఆనందంగా.

తన గిఫ్ట్ విష్ణుకు నచ్చడం స్నేహకు తృప్తినిచ్చింది.

★ ★ ★

స్నేహ స్వంత యింట్లో చేరాక ఆమె బిజీ షెడ్యూలు చూసి ఆశ్చర్యపోయాడు విష్ణు.

ఉదయం ఆరు గంటల నుండి ఎనిమిది వరకు ట్యూషన్లు, తర్వాత స్కూలు, సాయంత్రం ఆరు నుంచి ఎనిమిది వరకు మళ్ళీ ట్యూషన్లు, రాత్రి తొమ్మిదికి మేడపైకి చదువుకోవడానికి వెళ్ళిందంటే రాత్రి పదకొండు గంటలకు క్రిందికి దిగి వస్తుంది.

రమణమూర్తికి స్నేహ ఎంతో ... ్చింది.

చిన్న వయసులోనే బాధ్యతల ... తెలుసుకుని, కష్టపడి సంపాదిస్తూ, ప్రైవేటు క ... పెనీలో చిన్న జీతానికి పనిచేస్తున్న తండ్రికి సహా ... యం చేయడం ఒక ఎత్తయితే, ఇంత కష్టపడుతు ... కూడా తాను కష్టపడుతున్నట్టు ఫీల్ కాకపో ... ం, దాని గురించి ఎవరితో అనకపోవడం ఆ ... న్ను ఆశ్చర్యపరిచింది. ఆ విషయం డై ... ంగ్ టేబుల్ దగ్గర భార్యతో అన్నప్పు ... విన్న విష్ణుకు ఎంతో సిగ్గనిపించి ... . 'తను మగాడిగా ఉండి, చదువు ... ్తయినా యింకా తండ్రిపైనే ఆధారపడుతు ... ఉద్యోగం యింకా రాలేదని స్నేహితులతో ... తిరుగుతూ కాలం గడుపుతున్నాడు. స్నేహ ఆ ... ల్లగా ఉండి కష్టపడుతూ ఓ కొడుకులా తండ్రి ... హాయపడు తూంది. తను స్నేహ నుంచి చాలా ... ర్చుకోవాలి'' అనుకున్నాడు.

ఆ విషయమే స్నేహతో చెప్పాడ ... విష్ణు.

విష్ణు వైపు ఆశ్చర్యంగా చూసిం ... స్నేహ.

''ఇదే యింకో మగాడయితే ... ్కూల్లో టీచరుద్యోగం చేయడం గొప్ప. ... ్యూషన్లు చెప్పాలా. నాకంత ఓపిక లేదు అనేవ ... . నీ ఫ్రాంక్‌నెస్ మెచ్చుకోదగ్గది''

''మంచిని మంచి అని చె ... ానికి సిగ్గెందుకు? ఈ రోజు నుండే ... ్యోగం కోసం ప్రయత్నం చేసి ఏదో ఒక ... ్యో గంలో చేరిపోతాను'' అన్నాడు.


అతను అన్నట్టుగానే వా ... రోజుల్లో ఓ చిరుద్యోగంలో చేరి ... యాడు.

ఒకరోజు స్నేహ విష్ణుతో చెప్పింది-

''విష్ణూ! ఇంకో వారం రోజుల్లో సమ్మర్ హాలిడేస్‌కు స్కూలు మూసేస్తారు. ట్యూషన్లు ఉండవు. బి.ఎస్.ఆర్.బి. బేన్ చేశాక బ్యాంకు ఉద్యోగాలకు అవకాశాలు లేవు అనుకున్నాం కదా. కానీ ఈమధ్య కొన్ని బ్యాంకులు ఉద్యోగాల కోసం ప్రకటనలు యిచ్చాయి. వ ... ద్దరం వాటికి ప్రిపేర్ అవుదామా'' అంది స్నేహ.

''మంచి ఆలోచన. ఇద్దరం ... లిసి చదివితే ఇంటరెస్టుగా ఉంటుంది. ఒకరి ... తెలియనివి మరొకరి నుంచి తెలుసుకోవచ్చు''

విష్ణు, స్నేహలు ఎక్కువ సమ ... ం విష్ణువాళ్ళ మేడపైనే చదువుకోసాగారు. జీవిత ... ో ఎప్పుడూ



అంతసేపు చదవని విష్ణులో స్నేహ సహచర్యం వల్ల మార్పు రావడం సుజాత, రమణమూర్తులకు ఆనందం కలిగించింది.

''ఎటువంటి వాణ్ణి ఎలా మార్చేసిందండీ ఆ అమ్మాయి'' భర్తతో అంది సుజాత.

సి.ఎన్.చంద్రశేఖర్

''ఆపోజిట్ సెక్స్‌లో ఉన్న ఆకర్షణ ఎటువంటి వాళ్ళనైనా మార్చేస్తుంది''

''పోనీలెండి. కారణమేదైనా దానివల్ల మంచి జరుగుతున్నప్పుడు మనం ఎందుకు బాధపడాలి?''

''ఇప్పుడు మంచిగానే అనిపిస్తుంది. రేపువాడు ఆ అమ్మాయినే పెళ్ళి చేసుకుంటానంటే బాధపడవా?''

''ఎందుకు బాధపడతాను. అటువంటి కోడలు రావాలే గాని నెత్తిమీద పెట్టుకొని చూసుకుంటాను'' తేల్చి చెప్పేసింది సుజాత.

''ఏమిటో ఆ అమ్మాయిలో అంత గొప్పతనం'' నవ్వుతూ అడిగాడు రమణమూర్తి.

''గొప్పతనం ఉందో లేదో నాకు తెలియదుగానీ మంచితనం ఉంది. అదే నాకు నచ్చింది.''

''నిజమే. అయితే అంత అదృష్టం మనకుండాలిగా''

''అంటే మీకూ యిష్టమేనన్నమాట'' ఆశ్చర్యంగా చూస్తూ అంది సుజాత.

''మీరిద్దరూ ఔనంటే కాదని నేనెలా అంటాను. అయినా అన్నీ మనమిద్దరమే ఊహించుకుంటున్నాము. నీ సుపుత్రుడి ఆలోచనలెలా వున్నాయో'' సందేహం వ్యక్తం చేశాడాయన.

''ప్రస్తుతానికి వాడికి అటువంటి ఆలోచన లేకపోతేనే మంచిది. అప్పుడే పరీక్ష బాగా రాస్తాడు. వాడికి ఉద్యోగం వచ్చాక అప్పుడు స్నేహ గురించి ఆలోచిద్దాం'' అంది సుజాత.

స్నేహ బ్యాంకు పరీక్ష పాసైంది.

విష్ణు పాసు కాలేదు.

ఇంటర్వ్యూలో కూడా నెగ్గి బ్యాంకు ఉద్యోగం

సంపాదించింది స్నేహ.

విష్ణు స్వీటు ప్యాకెట్ యిచ్చి అభినం ంచాడు.

''నిన్ను చూస్తే స్వాతిముత్యంలో ులహాసన్‌లా కనిపిస్తున్నావు'' అంది స్నేహ.

''అంటే నేను వెర్రిబాగుల వాడిల కనిపిస్తున్నానా?''

''లేకపోతే నీకు ఉద్యోగం రానంద ు నేను బాధపడుతూంటే నాకు ఉద్యోగం ్చిందని స్వీట్లు తెచ్చిస్తావా. విష్ణూ నీకు జాబ్ ం ందుకు బాధగా లేదూ'' ప్రశ్నించింది స్నేహ.

''నీకొచ్చిందిగా... అందువల్ల లేదు'

''జెలసీగా లేదూ''

''జెలసీ అంటే?'' అర్థం కానట్టు ూస్తూ అన్నాడు.

అతని జోకు అర్థమై నవ్వేసింది.

★ ★ ★

స్నేహకు ఉద్యోగం రాగానే ఎన్నో సం ంధాలు వెతుక్కుంటూ రాసాగాయి. అందు ఒక సంబంధం తన తల్లిదండ్రులకు నచ్చింద పెళ్ళి చూపులకు మంచిరోజు నిర్ణయించారని స్నేహ-సుజాతతో చెప్పింది. ఆ విషయం తల్లి ప్పగానే ఒక్క-క్షణం షాకయ్యాడు విష్ణు. అంతల తేరు కొని-

''వెరిగుడ్. త్వరలో వాళ్ళింట్లో యిం శుభ కార్యం జరుగుతుందన్నమాట'' అన్నాడు.

''ఒరేయ్. స్నేహకు పెళ్ళంటే నీకు ాధగా లేదా? ఆమెపై ఎంతో మమకారాన్ని పె ుకున్నావు. చెప్పు. స్నేహ తల్లితో నన్ను మాట్లా మంటావా?''

''వద్దమ్మా. నేను స్నేహను ప్రేమించలే . ఓ స్నేహితురాలిగా యిష్టపడ్డాను. అంతే''

''ఒరేయ్. నీవు ఎవరినైనా మోసం చేయ గలవేమోగాని కన్నతల్లిని మోసం చేయలేవు. ువ్వు నిద్రలో స్నేహ పేరును కలవరించడం, నేను స్నేహ గురించి చెప్పినప్పుడల్లా నీ కళ్ళలో ఆ ం, యిప్పుడు స్నేహకు పెళ్ళి చూపులు అన నీ కళ్ళలో ఆందోళన నేను గమనించలేదని అ కుంటున్నావా? ఇలాంటి విషయాల్లో ఆలస్యం యి కూడదు. నేను స్నేహ పెద్దవాళ్ళతో మాట్లాడతాను''

''అమ్మా. నువ్వు చెప్పినవన్నీ నిజమే. కానీ స్నేహ మంచి ఉద్యోగంలో ఉంది. వచ్చే పెళ్ళికొడుకు మంచి ఉద్యోగంలో ఉన్నాడని చెప్పావు. వాళ్ళ ముందు నేనెంత? నా ఉద్యోగమెంత? పైగా స్నేహ నన్ను ప్రేమించి ఉంటే ఈ సంబంధానికి ఒప్పుకొని ఉండేది కాదుగా. ఇక యీ విషయం యింతటితో మరచిపో'' అంటూ తన గదిలోకి వెళ్ళిపోయాడు విష్ణు.



విష్ణు వద్దని చెప్పినా ఉండలేక స్నేహతో మాట్లాడింది సుజాత.

''విష్ణు అంటే ఓ స్నేహితుడిగా నాకెంతో యిష్టం, గౌరవం. పైగా ముక్కూ, మొఖం తెలీయని వ్యక్తిని చేసుకోవడం కంటే బాగా తెలిసిన, అదీ మంచి మనసున్న విష్ణులాంటి వ్యక్తిని పెళ్ళి చేసుకోవడం నాకూ యిష్టమే. కానీ విష్ణుకు ఉద్యోగం లేని కారణంగా మీ సంబంధం చేసుకోవడం మా అమ్మానాన్నలకు యిష్టం లేదు. వాళ్ళను కష్టపెట్టే ఏ నిర్ణయం నేను తీసుకోను. ఎందుకంటే యీ వయసులో వాళ్ళు ఎటువంటి బాధనూ తట్టుకోలేరు. మీరు మా అమ్మానాన్నల్ని ఒప్పిస్తే నాకు అభ్యంతరం లేదు'' మనసులోని మాట చెప్పేసింది స్నేహ.

కొడుకు నిరుద్యోగం సుజాతను స్నేహ తల్లిదండ్రులతో మాట్లాడనివ్వకుండా చేసింది. ఇంతలో పెళ్ళి చూపులకు వచ్చే అబ్బాయి తాతగారు పోవడంతో పెళ్ళి చూపుల కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా పడిందని సుజాతతో స్నేహ చెప్పింది. 'హమ్మయ్య' అనుకొంది సుజాత.

ఒక రోజు విష్ణు స్నేహతో- ''స్నేహా! మళ్ళీ బ్యాంకు ఉద్యోగాల కోసం రెండు ప్రకటనలు వచ్చాయి. ఈసారి నేను యింకా బాగా ప్రయత్నించాలని అనుకొంటున్నాను. నువ్వూ నాకు హెల్ప్ చేయాలి'' అన్నాడు.

''నేనా? నాకంత టైమెక్కడిది? బ్యాంక్‌కు పోయి రావడంతోనే నా టైమంతా అయిపోతూంటుంది''

''అదేమిటి అలా అంటావు. నువ్వు స్కూల్లో పనిచేసే రోజుల్లో యింతకంటే ఎక్కువగా కష్టపడేదానివిగా. పైగా సాయంత్రాలు నువ్వు ఖాళీగానే ఉంటావు కదా'' నొచ్చుకుంటూ అన్నాడు విష్ణు.

''నిజమే. కానీ ఆ కంప్యూటర్ ముందు కూర్చుని సాయంత్రం అయ్యేసరికి తలనొప్పి అనిపిస్తుంది. చూద్దాంలే. ఆదివారాలు మాత్రం నేను హెల్ప్ చెయ్యగలను. అయినా బ్యాంకులో ఉద్యోగం తెచ్చుకోవడం నువ్వనుకున్నంత సులభం కాదు. నా మాట విని నువ్వు సేల్స్ లైన్‌లో వెళితే బాగుంటుంది. ఊర్లు తిరుగుతూ ఉండొచ్చు. బాగా సంపాదించనూవచ్చు.''

స్నేహ మాటలకు దెబ్బతిన్నట్టు చూశాడు విష్ణు.

''నిజమే. బ్యాంకు పరీక్షల్లో నెగ్గాలంటే నీలా తెలివితేటలూ, చురుకుదనం ఉండాలి. అవి లేకుండా ఆశించడం దురాశే అవుతుంది''

## ఆశా భంగం

**గోవిందాతో కలిసి నటించిన 'అఖియొ సే గోలీమారే' చిత్రం ఆశించినంతగా విజయం సాధి ంచకపోవడంతో రవీనా ఢీలా పడిపోయింది. ఈ చిత్రం కో ం ఆమె ఎంతో శ్రమించిందని ఆమె సన్నిహితులు చెబుతున ్రు. డ్రెస్‌ల డిజైనింగ్ విషయంలో ఆమె స్టార్ డిజైనర్ రాఖీ ప్రత్యేకశ్రద్ధ కనబరిచినా ప్రయోజనం లేకపోయింది.**

అంటూ అక్కడి నుంచి వెళ్ళిపో ాడు.

స్నేహలో కొత్తగా వచ్చిన ఈ ా ర్పు అతనిలో పట్టుదలను పెంచింది. ఉద్యోగం తెచ్చుకోవడమే ధ్యేయంగా పగలూ రాత్రీ చదవసా ుడు.

పరీక్షకు వెళ్ళేరోజు తల్లిదం ిద్దరికీ నమస్కారం చేశాడు విష్ణు. అతని ో ఆందోళన వాళ్ళను ఆశ్చర్యపరచింది. ప్రతి ప క్షకూ సరదాగా వెళ్ళి రాసొచ్చే విష్ణు అంత ా న్ పడుతూ చూడటం వాళ్ళకు అదే మొదటి ి.

''నువ్వు యీసారి తప్పక ా పాసవుతావురా. కష్టపడి చదివావు. నీ క ్ని ఆ భగవంతుడు తప్పక గుర్తిస్తాడు'' రమణ ార్తి అన్నాడు.

విష్ణు పరీక్ష పాసవ్వడంతో ు ఉద్యోగం కూడా తెచ్చుకున్నాడు. స్నేహ అ ికి కంగ్రాచ్యులే

## సరదా సాయంత్రం

**ఎప్పుడూ షూటింగ్‌లతో బిజ ా ఉండే తారలు సరదాగా బయటికి వెళ్లడానికి ఎంతో ఉత్సా ాహపడతారు. హృతిక్‌రోషన్ ఈమధ్య ఓ సరదా సాయంత్రం ా ఆ ఆనందాన్ని పిల్లలతో పంచుకున్నారు. బ్రిటానియా కం ెనీ చిన్నారుల కోసం నిర్వహించిన 'నా కల నిజమైంది' కాంటెస్ట్ ఫైనల్ పోటీల్లో ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు ఆనందాన్ని పంచి పెట్టాడు హృతిక్. ఆయనతో ఆటలాడి, పా ాలు పాడి ఎంతో ఆనందించారు చిన్నారులు.**

షన్స్ చెప్పింది స్వీట్ ప్యాకెట్ యి ్తూ.

''నువ్వు స్వీట్స్ తెచ్చావా. ేను కదా యివ్వాలి స్వీట్లు''

''స్వీట్లు ఎవరిస్తే ఏం? ఆనందం మనందరిదీ కదా. నిజంగా న ా చాలా చాలా సంతోషంగా ఉంది విష్ణు. ు హావ్ డన్ యిట్'' అంది.

విష్ణుతో కొంతసేపు మాట్లా ెళ్ళొస్తానని లేచింది స్నేహ. గేటు వరకు వచ్చిన సుజాత- ''ఏమ్మా. ాడికి ఉద్యోగం కూడా వచ్చింది. ి ్పడైనా వాణ్ణి చేసుకొంటావా'' అని అ ింది.

''అదెలా వీలవుతుంది ఆం ీ?'' అంది దిగులుగా స్నేహ.

''ఎందుకు వీలుకాదు?'' ర్థం కాక అడిగింది సుజాత.

''విష్ణు నన్ను చేసుక ాలి ఆంటీ. అతడు కదా తాళికట్ట ు'' అంది నవ్వుతూ.

ఆమె జోక్ అర్థమైంది స ా తకు. విష్ణుతో పెళ్ళికి స్నేహ ్పు కుందన్న సంతోషం వల్ల హాయి ా నవ్వే

సింది ఆ జోక్‌కు.

''మరి ఆ కంచి సంబంధం'' అనుమానంగా అడిగింది.


''కథ కంచికి. నేను మీ యింటికి'' నవ్వుతూ అంది.

''అంటే కంచి సంబంధం కట్టు కథ''

''అవును. విష్ణుకు తెలివితేటలున్నాయి. అయితే కష్టపడడు. మేమిద్దరం చదువుకొనేటప్పుడు నావైపు చూస్తూంటాడుగాని నేను చెప్పేది వినేవాడు కాదు. అందుకే అతనికి నాతోపాటు ఉద్యోగం రాలేదు. అతడు బాగా చదివి రాయాలంటే అతన్ని రెచ్చగొట్టాలి. అదే చేశాను. బ్యాంకు ఉద్యోగం తెచ్చుకోవడం నీ వల్ల కాదు అన్నట్లు మాట్లాడాను. నేననుకొన్నట్లే కసిగా చదివి ఉద్యోగం తెచ్చుకున్నాడు''

''ఎంత మంచి మనసమ్మా నీది. చిన్న దానివైనా గొప్ప మనసుతో ఆలోచించావు. విష్ణు నీకెంతో ఋణపడి ఉన్నాడు''

''విష్ణు నాకోసం ఎంత



చేశాడు ఆంటీ. అతను చేసినదాని ముందు నేను చేసింది ఎంత? కాకపోతే జీవితంలో అతి ముఖ్యమైన సమయం వృధా చేస్తున్నాడనే బాధ నాలో ఉండేది.

అందుకే ఎవరేమనుకొంటారో అని కూడా ఆలోచించకుండా రాత్రీపగలూ నాతోపాటు అతన్నీ చదివింపజేశాను.

అయితే విష్ణు ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేదు. నా ముఖం చూస్తూ ఏదో లోకంలోకి వెళ్ళిపోయేవాడు.

నా ముఖాన్ని చూస్తూ కర్తవ్యం మర్చిపోతే ఆ ముఖం కాదు కదా ఏ ముఖమూ అతనికి దొరకదు. నా ప్లాను మంచి ఫలితాన్నిచ్చింది. అదే నాకు సంతోషం''

తన రూములో నుంచి వాళ్ళ మాటలు విన్న విష్ణుకు ఆశ్చర్యంతోపాటు ఆనందం కూడా కలిగింది. తన శ్రేయస్సు కోసం, తన భవిష్యత్తు కోసం తన మనసును నొప్పించేలా మాట్లాడింది. దాని వల్ల తన మనసు విరిగి ఆమెకు దూరమయ్యే అవకాశం ఉన్నా భయపడలేదు. తనని అంత బాగా అర్థం చేసుకుంది. 'స్నేహా యు ఆర్ గ్రేట్. యు విల్ బి మై ఐడియల్ వైఫ్' అనుకున్నాడు విష్ణు.

''ఇంతకీ ఎంత కట్నం యిస్తారు మా విష్ణుకు'' సుజాత అడిగింది.

''కట్నమా. భలేవారే. నేనే పెద్దకట్నం మీ విష్ణుకు''

''అలాంటి మాటలన్నీ లాభం లేదు. ఇందాకే తిరుచ్చి నుంచి ఫోన్ వచ్చింది. లక్ష రూపాయలు కట్నం యిస్తామంటున్నారు. మీరు యివ్వనంటే ఆ తిరుచ్చి సంబంధమే ఖాయం చేసేస్తాను'' అంది సుజాత.

''ఇలా బెదిరిస్తారా? ముందు మీ కోడలు అవనీండి. తర్వాత చూపిస్తాను నా తఢాకా'' చూపుడు వేలుతో బెదిరిస్తూ అంది స్నేహ. ఆమెను ఆ ఫోజులో చూసిన సుజాతకు నవ్వు వచ్చింది.

''నువ్వు నన్నెంత సతాయించినా నేను మాత్రం యిలా అంటూనే ఉంటాను'' అంటూ స్నేహ రెండు బుగ్గలనూ గట్టిగా లాగింది సుజాత ముద్దుగా.